Vaccinate WA
CovidVaccineWA.org

# COVID-19 వ్యాక్సిన్‌ల గురించి సవివరణ చిత్రం

అందుబాటులోని అన్ని వ్యాక్సిన్లు COVID-19ను నిరోధించడంలో చాలా బాగా పనిచేస్తాయని క్లినికల్ ట్రయల్స్ తెలియజేస్తున్నాయి.

| | **Johnson & Johnson**<br>అడెనో వైరస్ (వైరల్ వెక్టర్) వ్యాక్సిన్ | **Pfizer – BioNTech**<br>Pfizer, Moderna రెండూ mRNA వ్యాక్సిన్లు | **Moderna** | **Novavax**<br>ప్రోటీన్ సబ్‌యూనిట్ వ్యాక్సిన్ |
|---|---|---|---|---|
| **ప్రాథమిక శ్రేణిలో భాగంగా నాకు ఎన్ని డోసులు అవసరం?**<br><br>**మీరు మీ ప్రాథమిక శ్రేణి పూర్తిచేసుకున్న 2 వారాల తర్వాత మీరు పూర్తి భద్రత పొందుతారు** | **18 ఏళ్లు మరియు ఆపై వయసు కలిగిన** చాలామంది వ్యక్తుల కోసం - **1 డోసు** | **6 నెలలు-4 ఏళ్లున్న** వారి కోసం - **3 డోసులు**, 1వ డోసు తర్వాత 3 వారాలకు, 2వ డోసు తర్వాత 8 వారాలకు<br><br>3వ డోసు బైవాలెంట్.<br><br>**5 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయసున్న** చాలామంది కోసం - **2 డోసులు**, 3-8 వారాల విరామంతో | **6 నెలలు మరియు అంతకంటే ఎక్కువ వయసు** వారి కోసం - **2 డోసులు**, 4-8 వారాల విరామంతో | **12 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయసున్న** చాలామంది కోసం - **2 డోసులు**, 3-8 వారాల విరామంతో |
| | **18 ఏళ్లు మరియు ఆపై వయసు కలిగి, రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్న** వారి కోసం - **2 డోసులు**, Johnson & Johnson వ్యాక్సిన్ 1 డోసు, మొదటి డోసు వేయించుకున్న కనీసం 4 వారాల తర్వాత mRNA వ్యాక్సిన్ ఒక డోసు | **5 ఏళ్లు మరియు ఆపై వయసు కలిగి, రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్న** వారి కోసం - **3 డోసులు**, మొదటి డోసు వేయించుకున్న 3 వారాల తర్వాత రెండవ డోసు, రెండవ డోసు వేయించుకున్న కనీసం 4 వారాల తర్వాత మూడవ డోసు | **6 నెలలు మరియు ఆపై వయసు కలిగి, రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్న** వారి కోసం - **3 డోసులు**, మొదటి డోసు వేయించుకున్న 4 వారాల తర్వాత రెండవ డోసు, రెండవ డోసు వేయించుకున్న కనీసం 4 వారాల తర్వాత మూడవ డోసు | **12 ఏళ్లు మరియు ఆపై వయసు కలిగిన రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్న** వారి కోసం - **2 డోసులు**, మొదటి డోసు తీసుకున్న 3 వారాల తర్వాత రెండవ డోసు |
| **ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలంటే నాకు ఎంత వయస్సు ఉండాలి?** | 18 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ | 6 నెలల లేదా అంతకంటే ఎక్కువ | 6 నెలల లేదా అంతకంటే ఎక్కువ | 12 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ |
| **నేను నా బూస్టర్ డోసును ఎప్పుడు వేయించుకోవాలి?** | 18 ఏళ్లు ఆపైబడినవాళ్లు మీ చివరి డోసు వేయించుకున్న 2 నెలల తర్వాతే కొత్త mRNA బూస్టర్ డోసును తీసుకోవాలి* | 5 ఏళ్లు ఆపైబడినవాళ్లు మీ చివరి డోసు వేయించుకున్న 2 నెలల తర్వాతే కొత్త mRNA బూస్టర్ డోసును తీసుకోవాలి* | మీ చివరి డోసు తీసుకున్న 2 నెలల తర్వాత, కొత్త mRNA బూస్టర్ తీసుకోవాలి – 6 నెలలు ఆపైబడినవాళ్లు* | 12 ఏళ్లు ఆపైబడినవాళ్లు మీ చివరి డోసు వేయించుకున్న 2 నెలల తర్వాతే కొత్త mRNA బూస్టర్ డోసును తీసుకోవాలి* |
| **ఏ బూస్టర్ తీసుకోవడానికి నాకు అర్హత ఉంది?** | 18 ఏళ్లు మరియు ఆపైబడిన వారంతా కొత్త Pfizer లేదా Moderna బూస్టర్ తీసుకోవడానికి అర్హులు* | Pfizer ప్రైమరీ సిరీస్ తీసుకున్న 5 ఏళ్లవారు ఎవరైనా కొత్త Pfizer బూస్టర్ తీసుకోవడానికి అర్హులు<br><br>6 ఏళ్లు మరియు ఆపైబడిన వారంతా కొత్త Pfizer లేదా Moderna బూస్టర్ తీసుకోవడానికి అర్హులు* | Moderna ప్రైమరీ సిరీస్ పూర్తి చేసుకున్న 6 నెలలు – 4 ఏళ్లవారు ఎవరైనా, కొత్త Moderna బూస్టర్ తీసుకోవడానికి అర్హులు<br><br>5 ఏళ్లు మరియు ఆపైబడిన వారంతా కొత్త Pfizer లేదా Moderna బూస్టర్ తీసుకోవడానికి అర్హులు* | 12 ఏళ్లు మరియు ఆపైబడిన వారంతా కొత్త Pfizer లేదా Moderna బూస్టర్ తీసుకోవడానికి అర్హులు* |

*నిర్దిష్ట పరిస్థితుల్లో, 18 ఏళ్లు ఆపైబడిన కొంతమంది తమ ప్రైమరీ సిరీస్ పూర్తిచేసుకున్న 6 నెలల తర్వాత Novavax బూస్టర్ డోసు తీసుకోవడానికి కూడా అర్హులౌతారు. మరింత సమాచారం కోసం doh.wa.gov/covidbooster ను సందర్శించండి.

| | Johnson & Johnson | Pfizer – BioNTech | Moderna | Novavax |
|---|---|---|---|---|
| **క్లినికల్ ట్రయల్స్ ప్రకారం, ఈ వ్యాక్సిన్ సమర్థత ఎంత?** | ఏదైనా అనారోగ్యానికి గురికావడం నుండి **74% రక్షణ**<br>తీవ్ర అనారోగ్యానికి గురికావడం నుండి **85% రక్షణ**<br>ఆసుపత్రిలో చేరాల్సిరావడం, మరణం నుండి **100% రక్షణ** | ఏదైనా అనారోగ్యానికి గురికావడం నుండి **95% రక్షణ**<br>మరణం నుండి **100% రక్షణ** | ఏదైనా అనారోగ్యానికి గురికావడం నుండి **94% రక్షణ**<br>మరణం నుండి **100% రక్షణ** | ఏదైనా అనారోగ్యానికి గురికావడం నుండి **90% రక్షణ**<br>మరణం నుండి **100% రక్షణ** |
| **ఇందులో ఉండే అంశాలేమిటి?** | ఈ వ్యాక్సిన్‌లో కొవ్వు, లవణాలు, చక్కెరలతో పాటు క్రియాశీల అడెనోవైరస్ పదార్థం ఉంటుంది. | ఈ వ్యాక్సిన్‌లో కొవ్వు, లవణాలు, చక్కెరలతో పాటు మెసెంజర్ RNA (mRNA) సంబంధిత క్రియాశీల పదార్థం ఉంటుంది. | ఈ వ్యాక్సిన్‌లో కొవ్వు, లవణాలు, చక్కెరలతో పాటు మెసెంజర్ RNA (mRNA) సంబంధిత క్రియాశీల పదార్థం ఉంటుంది. | ఈ వ్యాక్సిన్‌లో కొవ్వు, లవణాలు, చక్కెరలతో పాటు స్పైక్ గ్లైకోప్రోటీన్ సంబంధిత క్రియాశీల పదార్థం ఉంటుంది. |
| **క్లినికల్ ట్రయల్స్ ఎవరి మీద జరిపారు?** | • 3.3% ఆసియన్‌లు<br>• 9.5% అమెరికన్ ఇండియన్‌లు లేదా అలాస్కా స్థానికులు<br>• 19.4% నల్ల జాతీయులు/ఆఫ్రికన్ అమెరికన్‌లు<br>• 45% హిస్పానిక్/లాటినెక్స్ జాతులవారు<br>• 0.2% స్థానిక హవాయియన్ లేదా ఇతర పసిఫిక్ ద్వీపవాసులు<br>• 5.6% బహుళ జాతులవారు<br>• 59% శ్వేత జాతీయులు<br><br>ప్రపంచవ్యాప్తంగా జరిగిన క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొన్నవారిలో 41% మందికి ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ ఆరోగ్య సమస్యలు ఉన్నాయి | • 4% ఆసియన్‌లు<br>• 0.6% అమెరికన్ ఇండియన్‌లు లేదా అలాస్కా స్థానికులు<br>• 10% నల్ల జాతీయులు/ఆఫ్రికన్ అమెరికన్‌లు<br>• 26% హిస్పానిక్/లాటినెక్స్ జాతులవారు<br>• 0.2% స్థానిక హవాయియన్ లేదా ఇతర పసిఫిక్ ద్వీపవాసులు<br>• 3% బహుళ జాతులవారు<br>• 82% శ్వేత జాతీయులు<br><br>ప్రపంచవ్యాప్తంగా జరిగిన క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొన్నవారిలో 46.2% మందికి ఏదో ఒక ఆరోగ్య సమస్యతో ఉన్నవారే. పాల్గొన్నవారిలో 34.8% మంది స్థూలకాయులు. | • 5% ఆసియన్‌లు<br>• 1% అమెరికన్ ఇండియన్‌లు లేదా అలాస్కా మూలవాసులు<br>• 10% నల్ల జాతీయులు/ఆఫ్రికన్ అమెరికన్‌లు<br>• 20% హిస్పానిక్/లాటినెక్స్ జాతీయులు<br>• 0.2% స్థానిక హవాయియన్ లేదా ఇతర పసిఫిక్ ద్వీపవాసులు<br>• 2.1% "ఇతర జాతుల మూలాలు కలవారు"<br>• 79% శ్వేత జాతీయులు<br><br>ప్రపంచవ్యాప్తంగా జరిగిన క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొన్నవారిలో 22% మందికి అత్యంత ప్రమాదకరమైన ఒక అనారోగ్య సమస్య ఉంది, 4% మందికి ప్రమాదకరమైన రెండు లేదా అంతకన్నా ఎక్కువ ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలు ఉన్నాయి | • 75% శ్వేత జాతీయులు<br>• 12% నల్ల జాతీయులు/ఆఫ్రికన్ అమెరికన్‌లు<br>• 7% అమెరికన్ ఇండియన్‌లు లేదా అలాస్కా స్థానికులు<br>• 22% హిస్పానిక్/లాటినెక్స్ జాతులవారు<br><br>క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొన్నవారిలో 95% మందికి వ్యాధికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంది - వాళ్లలో ఇప్పటికే ఆయా వ్యాధులతో బాధపడుతున్న 65 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయసువారు లేదా తరచూ COVID-19కు ఎక్స్‌పోజ్ అవుతున్నట్లుగా పేరుపొందిన పరిస్థితుల్లో ఉంటున్నవాళ్లు లేదా పనిచేస్తున్నవాళ్లు లేదా అధిక జనాభా నివసించే ప్రాంతాల్లో ఉంటున్నవాళ్లు ఉన్నారు |